
# మీ జుట్టుని నల్లగా యౌవ్వనంగా ఉంచండి

వంశపరంపర కారణంవల్ల, సరైన జాగ్రత్త తీసుకోనందువల్ల లేదా దిగులు వల్ల జుట్టు తెల్లబడుతున్నదా?
వస్‌మోల్ జుట్టు నల్లబరచేది. అనేక వేలమంది జుట్టు తిరిగి సహజసిద్ధంగా నల్లబరుస్తుంది. వాడటం సులభం
వస్‌మోల్ మీ జుట్టు రంగుని సహజస్థితికి తెస్తుంది—ప్రతి ఒక్క వెంట్రుకని గాఢమైన నలుపు రంగుకి మార్చుతుంది.

**వస్‌మోల్ జుట్టుని మృదువుగా సహజంగా నలుపు రంగుకి మారుస్తుంది.**





## వస్‌మోల్

కెమిస్టులందరివద్దా మరియు బజారులలో
హెయిర్ డార్కనర్ (జుట్టును నల్లబరచేది) మరియు జుట్టు నల్లబరచే సువాసన తైలము లభిస్తుంది.
హైజినిక్ రిసెర్చి ఇనిస్టిట్యూట్
పోస్టు బాక్సు 1192, బొంబాయి-400 001.

national 116 TEL



# ఐటెక్స్ - మాట్ ఫినిష్ తిలకము

## నాణ్యతను పరిశోధించి వ్యత్యాసమును చూడండి

ఐటెక్స్ మాట్‌ఫినిష్ (EYETEX MATT FINISH) తిలకము మీ మృదువైన చర్మమునకు సరియైనది. మీ అందమును ప్రజ్వలింపజేయును. అనేకమైన మంచి రంగులలో, చర్మమునకు హాని కలగని మంచి సువాసన ద్రవ్యములతో జేయబడినది

ఇది ఔషధములు మరియు అలంకార వస్తువుల యాక్టు మరియు రూల్సు ప్రకారము - విజ్ఞాన పూర్వకముగా తయారుచేయబడినది

ఒక్కొక్క ట్యూబులోను 50% ఎక్కువ తిలకము అదే ధరకు దొరుకుటచే చాల పొదుపైనది.




EYETEX REGD

**33 సంవత్సరముల అనుభవము వేరు విధముగ వుండుటకు వీలులేదు.**

ARAVIND LABORATORIES MADRAS 600 03


కిరీటిరావు సాహిత్యాభిలాషి. అంతే కాదు మంచి రచయిత కూడాను. ఇటీవల వస్తున్న అనేక తెలుగు పత్రికల్లో కిరీటిరావుకి మంచి స్థానం వుంది. ఆయన రచనలను అమితంగా ఆదరించే పత్రికలూ వున్నాయి. విపరీతమైన మోజు చూపించే అభిమాన పాఠకులూ వున్నారు.

అసలు కిరీటిరావులో మొట్ట మొదటి సారిగా సాహితీ పిపాస కలిగించింది రాజారావు.

రాజారావుకీ, కిరీటిరావుకీ మంచి స్నేహం వుంది. సాహిత్యం వారిద్దరి మధ్య మరింత అనుబంధం ఏర్పరచింది. దాంతో ఒకరంటే మరొకరికి ఎడతెగని అభిమానం.

రెండు సంవత్సరాల క్రిందట ఇద్దరూ కలిసి ఆంధ్రా యూనివర్సిటీలో, సోషియాలజీ ఫైనల్ చదివేవారు. ఒకే క్లాసు చదవడం మూలంగా ఇద్దరిలోనూ మరింత సన్నిహితం ఏర్పడింది.

అదృష్టం కొద్దీ చదువు పూర్తవగానే ఇద్దరికీ ఉద్యోగాలు లభించాయి. ఉద్యోగం మాత్రం ఇద్దరినీ విడదీసింది. రాజారావు వుద్యోగం ఢిల్లీలో అయితే, కిరీటిరావు మాత్రం విశాఖపట్నంలోనే సంపాదించ గలిగాడు.

* * *


చదువుకొనే రోజుల్లో, ఏ మాత్రం తీరుబడి దొరికినా, వాళ్ళ క్లాసురూం పక్కనే వుండే, మామిడి తోటలోకి పోయేవారు. అక్కడ కూర్చొని సాహిత్యం గురించి రచయితల వివరాలు గురించి చర్చిస్తూ వుండేవాళ్ళు. ఆదివారం వస్తే సముద్రం ఒడ్డుకుపోయి గంటల తరబడి సాహిత్యం గురించి మాట్లాడుకునేవాళ్ళు.

"పత్రికల్లో ప్రముఖవ్యక్తిగా గుర్తింప బడాలంటే రచనలందుకు బాగా దోహదం చేస్తాయి" అని చెప్పిన రాజారావు మాటలు కిరీటిరావుకి టానిక్‌లా పనిచేసాయి. ఆరోజు నుండే రచనలు రాయటం సాగించాడు. రాజారావు మాత్రం సామాన్య పాఠకుడిగానే మిగిలిపోయాడు.

* * *

అచ్చయిన తన రచనలపైన ఢిల్లీలో వున్న తన మిత్రుని అభిప్రాయం కోసం ఎదురు చూస్తుండటం కిరీటిరావుకి అలవాటు.

ఒక రోజున రాజారావు దగ్గర నుండి వుత్తరం వచ్చింది. పోస్టుమాన్ చేతిలో



# పిరికివాడా!

కె.పి.వారాం

పెట్టగానే ఆతృతగా చించి చదివాడు కిరీటరావు

డియర్ ఫ్రెండ్!

నీవు ఈ మధ్య రాసిన వివిధ పత్రికల్లోని పది కథలూ చదివాను. రచయితగా నీవు కీర్తింప బడుతున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది కానీ ... నీవు రాసిన పది కథలూ ఒకే కోవకు చెందినట్టున్నవి వస్తు వైవిధ్యం లేదు దాదాపు ఏడెనిమిది కథల్లో ఇతివృత్తమేమిటి? పేదవాడైన హీరో, బాగా డబ్బున్న హీరోయిన్, వాళ్ళిద్దరి గాఢమైన ప్రేమ. చివరకు వాళ్ళ ప్రేమ ఫలించక పోవడం.

ఫార్ములా కథల మూసలోనే నీవూ నడిపించేవావు అందమైన భవనాలు, ఖరీదైన కార్లు చుట్టూ కథలల్లేవావు. నిజానికి నీవు పది కథల్లో చెప్పదలచుకున్నది, ఒకే ఒక కథలో చెప్పవచ్చు- నీవు రాసిన పద్ధతి రచయితగా బ్రతకడానికి ఉపయోగపడుతుందేమో కాని, ఎదుగుదలకు ఎంత మాత్రం ఉపయోగపడదు

నీవు ఉత్తమ రచయితగా ఎదగడానికి నాదొక చిన్న సలహా, పాటిస్తావని ఆశిస్తాను

మొట్టమొదట చేయవలసిన పని ఊహాలోకల్లో విహరించే కథలు రాయడం కట్టి పెట్టు. అటువంటి రచనల వల్ల ఏ మాత్రం ప్రయోజనం లేదు రచయిత చుట్టూ వున్న పరిస్థితులు విస్మరించి పెట్టినట్టు వుండకూడదు సంఘ సౌభాగ్యానికి రచయితక్కూడా బాధ్యత వుంది సమాజాన్ని సంస్కరించి, లోపాలను విదల్చుకోవలసిన అవసరం వుంది. అందుకోసం జీవిత చిత్రణ కథలు రాయడం అవసరం, నీ చుట్టూ వున్న జీవితాలను పరిశీలించు, ఎన్నో అట్టడుగునున్న జీవితాలు కనిపిస్తాయి. వాళ్ల గురించి కథలు వ్రాయి, ముష్టివాళ్ళ గురించి, మురికి వాడల్లో నివసించేవాళ్ళ గురించి నీ కథల్లో పాత్రలుగా చిత్రీకరించి అటువంటి నికృష్టపు బ్రతుకు అనుభవించడానికి కారణ మేమిటని? సమాజాన్ని నీవు ప్రశ్నించు.

మరొక సలహా ఏమిటంటే ఏ రచనా, నీవు ఊహించి రాయకు పరిశీలన చేస్తూ రచన చెయ్యడం ప్రారంభించాలి. హృదయ విదారకమైన సంఘటన ఎదురైనప్పుడే దాన్ని కథగా చిత్రీకరించు

అలాంటి కథలు నీవు రాయగలిగిన నాడు రచయితగా నీ గొప్పతనాన్ని అభినందిస్తాను. నా సలహా పాటిస్తావని విశ్వసిస్తూ, నా విమర్శను సహృదయంతో స్వీకరించగలవని, ఆశిస్తూ ఈ జాబు ఇంతటితో ముగిస్తున్నాను.

ఇట్లు,
నీ ప్రియ మిత్రుడు
రాజారావు,
ఢిల్లీ - 25

మిత్రుని ఉత్తరం కిరీటిరావుని మేల్కొలిపింది కథలంటే ఏమిటో బోధపడింది. ఇంతవరకూ, తన కథలు ఎంతో గొప్పవని మురిసిపోతున్న తనకి యిప్పుడా కథలన్నీ చెత్తగా కనిపించాయి

రాజారావు చెప్పింది నిజమే చుట్టూ అనునిత్యం అనేక సంఘటనలు జరుగుతుంటాయి ఇలాంటి వాస్తవ సంఘటనలు వదిలిపెట్టి, వూహా పూరితమైన సెంటిమెంటుగా కథలు రాయడం తెలివి తక్కువ తనమే యిలాంటి కథల వల్ల ప్రయోజనం కూడా శూన్యం- సరైన కథ రాయాలంటే [illegible]మైన సంఘటన ఎదురవ్వాలి. అంతవరకు కలం ముట్టకూడదని నిర్ణ[illegible] కిరీటిరావు [illegible]

అనేక విషయాలు తెలుసుకోవడం కోసం అనేక పుస్తకాలు చదవడం మొదలెట్టాడు.

కిరీటిరావు సాయంకాలం పూట ప్రతి రోజూ పట్నానికి, సెంటర్లో వున్న "జగదాంబా" జంక్షన్‌కి షికారు వెళ్ళడం అలవాటు — కారణం అక్కడ వివిధ రకాల మనుషులు వస్తూ పోతూ, వుంటారు కధలకు చక్కని ప్లాట్స్ వాళ్ళ నుండి దొరుకుతాయి.

ఎప్పటిలాగే, ఆరోజు కూడా షికారుగా, జగదాంబ జంక్షన్‌కి వెళ్ళాడు కిరీటిరావు. ఐదు నిముషాలసేపు అక్కడ నుంచున్నాడో లేదో, ఒక హృదయ విదారకమైన సంఘటన చూడవలసి వచ్చింది ఆ దృశ్యం బలవంతుని దౌర్జన్యానికి బలహీనుడికి జరిగిన అన్యాయానికి ప్రతీక ఇక్కడ, బలవంతుడంటే శారీరకంగా బలమైన వాడు కాదు ధనంలో, అధికారంలో, పలుకుబడిలో అతగాడు బలవంతుడు. బలహీనుడు ఆర్థికంగా అణగద్రొక్కబడినవాడు.

ఈ దృశ్యం చూసేసరికి. కిరీటిరావు, ఆవేశం ముంచుకొచ్చింది- మానవతావాదం పైకి లేచింది. ఈ అన్యాయం సహించరాని దనుకున్నాడు మనసులో. ఆ ఇన్‌స్పిరేషన్‌తో వెంటనే యింటికి పోయి తను చూసిన సంఘటన ఆధారంగా ఒక కధ రాసాడు పూర్తయ్యేక చదివితే తనకెంతో తృప్తి నిచ్చింది ఇన్నాళ్ళకో మంచి కధ

# పిరికివాడా?

రాయగలిగానన్న ఆనందం కలిగింది అన్యాయాన్ని ఎదుర్కొనడంలో రచయితగా తన బాధ్యత నెరవేర్చానని మురిసి పోయాడు కిరీటిరావు,

తర్వాత ఆ కధను ఒక పత్రిక నిర్వహించే కధల పోటీకి పంపించాడు


తను ఎక్స్‌పెక్ట్ చేసినట్టుగానే తన కధకు ప్రధమ బహుమతి లభించింది. దాంతో కిరీటిరావు సంతోషం పట్టలేక పోయాడు ఒక అమాయకుడికి జరిగిన అన్యాయాన్ని అత్యంత సహజంగా చిత్రీకరించారని కిరీటిరావుని పొగుడుతూ, పాఠకులు ప్రశంసా ఉత్తరాలు కురిపించారు

తన కధ అందరి ప్రశంసలు పొందింది. అయితే అందరి అభిప్రాయాలు ఒక ఎత్తు, మిత్రుడు రాజారావు అభిప్రాయాలు ఒక ఎత్తు. అందుచేత రాజారావు దగ్గర నుండి అభిప్రాయం రావలసి-వుంది ఈ కధ తప్పకుండా వాడికున్నాడ వచ్చి తీరుతుంది. అని భావించి మిత్రుడి జాబుకోసం ఎదురు చూసాడు కిరీటిరావు.

రాజారావు దగ్గర నుండి ఉత్తరం వచ్చింది.

ప్రియ మిత్రమా!

నీకు కధల పోటీలో ప్రధమ బహుమతి లభించినందుకు, నాకెంతో గర్వంగా వున్న




కానీ.. ఒక అమాయకుడైన దరిద్రుడ్ని ధనికుడైన ఒక పెద మనిషి నాల్గురోడ్ల కూడలిలో అన్యాయం. చితకబాదుతుంటే అక్కడున్నవాళ్ళెవరూ డబ్బుగల పెద్ద మనిషికి భయపడి అతని అన్యాయాన్ని ప్రతిఘటించలేక పోయారు- పైగా తనని కొట్టినట్టు సాక్ష్య మివ్వడాని క్కూడా అందరూ భయపడ్డారు - ఈ సంఘటన ఆధారంగా కధ రాశానన్నావు బాగానే వుంది. అయితే ఆ సంఘటన జరిగేటప్పుడు నీవు కూడా అక్కడే వున్నట్టు రాసావు నీవు కూడా అక్కడే వుండి ఆ దారుణమైన సంఘటన చూస్తూ ఆ పెద మనిషి దౌర్జన్యాన్ని ఎదిరించలేక పోయావు కానీ, ఆ సంఘటన ఆధారంగా వేస్కొని, ఇంటికి పారిపోయి ఒక కధ రాసేసి, దానికి బహుమతి కూడా కొట్టేసి మురిసి పోతున్నావు- నిజంగా నీ అంతటి పిరికివాడు మరొకడు వుండడు

అసలు నీవు కధలు రాసేది ఎందుకు? సామాజిక ప్రయోజనాలు ఆశించి, అన్యాయాన్ని ఎదిరించడానికేనా? ధనమదాంధులు దరిద్రులను ఎంత నీచంగా చూస్తున్నారో వివరించడానికేనా? అయితే వాళ్ళ గురించి కధల్లో మాత్రమే రాస్తావు నిజ జీవితంలో ఎదురయితే పిరికిలా పారిపోతావు. యిది సహించరాని నేరం. ఇటువంటి కధలు రాయడం కంటే కళ్ళన్ని కట్టి పెట్టడం మంచిది ఎందుకంటే ఈ పద్ధతి నిన్ను పూర్తి వ్యాపారస్తుడుగా తయారుచేస్తుంది.

ఇట్లు,
రాజారావు,
ఢిల్లీ.

ఉత్తరం పూర్తిగా చదివి ఆశ్చర్యపోయాడు కిరీటిరావు మంచి రెస్పాన్సు వస్తుందనుకున్న ఈ కధనుకూడా రాజారావు తిట్టిపోసాడు తర్వాత కొంతసేపు విశితంగా ఆలోచించాడు

ఏ సంఘటన చూసి తను కధ రాశాడో— ఆ సంఘటన జరిగినప్పుడు తను అక్కడే వుంటూ, ఆ అన్యాయాన్ని ఎదిరించలేకపోవడం రాజారావు అన్నట్టు నేరమా? తనలోని పిరికితనమా? లేకుంటే ఈ విషయంలో రచయితగా తన బాధ్యత ఎంత వరకు? అని కిరీటిరావులో సంఘర్షణ ప్రారంభమయింది